ప్రణాళికతో పురోగతి సాధించాలి

ప్రజాశక్తి - కడప

జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.ఎం.సాయి కాంత్ వర్మ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సభాభవన్ నుండ ట్రైనీ కలెక్టర్ రహుల్ మీనా, హౌసింగ్ పి.డి. కృష్ణయ్య తో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ.. నిబద్ధతతో పని చేయాలన్నారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పక్కా ఏర్పాట్లు

- కలెక్టర్ వి.విజయరామరాజు

ప్రజాశక్తి - కడప

మాట్లాడుతున్న కలెక్టర్ విజయరామరాజు

74వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామ రాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలసి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే వేడుకల్లో జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీరు సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జి బిషన్ స్టాళ్ల ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సం బంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డిఇఒను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. కోవిడ్-19 ప్రభావం నేప థ్యంలో ప్రతి ఒక్కరూ సామాజిక, భౌతిక దూరం పాటించేలా సీట్ల ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కడప ఆర్డీవో ధర్మచంద్రా రెడ్డి, డ్వామా పీడి యదుభూషన్‌రెడ్డి, సిపివో వెంకట రావు, రిమ్స్ సూపరింటెండెంట్ వెంక టేశ్వరరావు, ఆర్ అండ్‌బి ఎస్ఇ మహేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసరెడ్డి, జడ్‌పిసిఇఒ సుధాకర్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ కృష్ణయ్య, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి వెంకట సుబ్బయ్య అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాను మొదటి మూడు స్థానాల్లో నిలపాలి

మాట్లాడుతున్న జెసి సాయికాంత్‌వర్మ

కడప అర్బన్ : నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా మన బడి 'నాడు నేడు' పనులను సకాలంలో పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో మొదటి మూడు స్థానాల్లో నిలపాలని జెసి సి.ఎం. సాయికాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ సభా భవన్‌లో మనబడి నాడు నేడు ఫేస్-2 పనుల పురోగతిపై విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు నేడు రెండవ దశలో భాగంగా జిల్లాలో 40 శాతం పైగా పాఠశాలల్లో మంజూరైన టాయిలెట్లు, ఎలక్ట్రికల్, కాంపౌండ్ వాల్, అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్స్, మేజర్, మైనర్ రిపేర్లు మొదలైన అరురకాల అభివృద్ధి పనులను సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఫోటో తీసి వారం లోపు పంపించాలన్నారు. రూ.288 కోట్లతో జిల్లా వ్యాప్తంగా 998 పాఠశాలలు, 9 జూనియర్ కాలేజీలలో చేపట్టిన పనులు నాణ్యతలో సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత లోపాలు ఉంటే సంబంధిత అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. సమగ్ర శిక్ష పీడీ అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారులు ఉపాధ్యాయులు ఖర్చులు, బిల్లులు ఎప్పటికప్పుడూ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. కార్యక్రమం లో డీఈవో చెప్పలి దేవరాజు, ఐసిడిఎస్ పీడి ఎం.ఎన్.రాణి, పంచా యతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసులరెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ వీరన్న, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ కరుణాకర్‌రెడ్డి, సమగ్రశిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేఖర్, మండల ఇంజినీర్లు, మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, సమగ్ర శిక్ష కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కడప : కార్మికులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. మంగళవారం ఆమె నగరంలోని ఓంశాంతి నగర్‌లో ఉన్న ఉజ్వల హోం, రిమ్స్ ఆవరణంలో ఉన్న వన్ స్టాప్ సెంటర్, ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న గంగా ప్లాస్టిక్ పరిశ్రమను సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఉజ్వల హోమ్‌లో అక్కడి మహిళలతో మాట్లాడారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్ స్టాప్ సెంటర్(సఖి) అని చెప్పారు. ఒకే చోట అనేక సేవలు. వన్ స్టాప్ సెంటర్లో లభిస్తాయన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో ఉజ్వల హోం మరియు స్వధార్ గృహ నిర్వాహకురాలు ములే సరస్వతి, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అశ్విని, గంగా ప్లాస్టిక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

భారీ స్కోరు సాధించిన ఆంధ్ర జట్టు

ప్రజాశక్తి - కడప

కడపలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎస్ స్టేడియంలో నిర్వహిస్తున్న సి కె నాయుడు క్రికెట్ మ్యాచ్ లో ఆంధ్ర జట్టుకు చెందిన కె. మహిప్ కుమార్ బ్యాటింగ్లో అద్భుతంగా రాణించి 267 పరుగులు చేయడంతో ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 161 ఓవర్లలో ఆల్ అవుట్ అయి 541 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆరు వికెట్ల నష్టానికి 417 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో మూడవరోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 541 పరుగులకు ఆల్ అవుట్ అయింది. జట్టులోని గిరి నాథ్ రెడ్డి 113 పరుగులు, సాకేత్రామ్ 57 పరుగులు (నాట్ అవుట్) చేశారు. చండీగర్ జట్టులోని మహమ్మద్ ఆషాద్ అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి ఐదు వికెట్లు తీసుకున్నాడు, పరస్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన చండీగర్ జట్టు మూడవ రోజు ఆట ముగిసే సమయానికి 45 ఓవర్లలో ఈడు వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. ఆ జట్టులోని ఏ. ఏ. కుమార్ 30 (నాట్ అవుట్), తరణ్ ప్రీత్ సింగ్ 28 పరుగులు చేశాడు. ఆంధ్ర జట్టులోని ఎం. ఆంజనేయులు అద్భుతంగా బౌలింగ్ ప్రదర్శించి మూడు వికెట్లు తీసుకున్నాడు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలి

కడప : ఈనెల 11వ తేదీ నుంచి రెండు రోజులపాటు అనకాపల్లిలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి లో టెన్నికాయిట్ గేమ్స్ లో కడప టీం విజయం సాధించాలని హ్యాపీ కిడ్స్ కరస్పాండెంట్ పొతల శివకుమారీ అన్నారు. మంగళవారం కడప జిల్లా టెన్నికాయిట్ జట్టు క్రీడాకారులకు క్రీడా దుస్తులు ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో హ్యాపీ కిడ్స్ ప్రిన్సిపాల్ అమీల్ తో పాటు విద్యార్థి సంఘాల నేతలు రవిశంకర్ రెడ్డి , అంకన్న , పిడిలు శివ శంకర్, శేఖర్ తో పాటు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

కడప : జాతీయ యువజన దినోత్సవంలో భాగంగా మంగళవారం స్టెప్ ఆధ్వర్యంలో కడపలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. విజేతలకు స్టెప్ సీఈవో సాయి గ్రేస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామి వివేకానంద జన్మదిన పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. వివేకానందుని ఆశయాల కనుగుణంగా యువత నడుచుకొని ఉన్నతమైన ఆశయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సూర్యారావు, వైవీయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మధుసూదన రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. నీలవేణి, హేమలత, సూర్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎం. ప్రభాకర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నారాయణమ్మ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్‌గా వెంకటరామిరెడ్డి

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కార్యక్రమ సమన్వయకర్తగా డాక్టర్ ఎన్. వెంకటరామిరెడ్డిని నియమిస్తూ కుల సచివులు ఆచార్య వై. పి.వెంకటసుబ్బయ్య ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం డాక్టర్ వెంకటరామిరెడ్డికి నియామక ఉత్తర్వులను అందజేశారు. ఇదివరకు ఈ స్థానంలో పనిచేసిన డాక్టర్ ఎ. మధుసూదన్ రెడ్డి పదవీకాలం పూర్తికావడంతో ఈ బాధ్యతల నుంచి తప్పించారు. నూతన సమన్వయకర్త జంతు శాస్త్ర విభాగంలో సహ ఆచార్యులుగా పనిచేస్తున్నారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా పనిచేసిన అనుభవం దృష్ట్యా సేవ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు.

ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేస్తాం

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అన్ని ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేసి జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని కలెక్టర్ వి.విజయ్‌రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని విసి హాలులో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన పలురకాల లక్ష్యాలు, పనుల పురోగతి, సాధించిన ప్రగతి తదితర అంశాలపై కలెక్టర్ సంబంధితాధికారుతో సమీక్షించారు. వ్యవసాయ శాఖ పరిధిలో జిల్లాలో విస్తృత సాగుబడిని పెంచడంతో పాటు అధిక దిగుబడులను అందు కునేలా యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. ఎపిఎంఐపి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సన్న చిన్నకారు రైతులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు రైతులు అధికంగా మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా సంబందిత శాఖల అధికారులు పలు సూచనలు, సలహాలు అందించాలన్నారు. ప్రతి ఆసుపత్రిలోనూ కనీస, మౌలిక వస తులతోపాటు స్త్రీ, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ జెడిలు నాగేశ్వర రావు, శారదమ్మ, హార్టికల్చర్ డీడీ మైకేల్ రాజీవ్, పరిశ్రమల శాఖ జీఎం జయలక్ష్మి, ఫిషరీస్, సెరికల్చర్ డీడీలు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. **పారిశ్రామిక రంగ అభివృద్ధికి చర్యలు.. కడప అర్బన్:** జిల్లాలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిఐఇపిసి సభ్యులను కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో జిల్లా పరిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలే ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని ఆ దిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

వైవీయూ పరిశోధకుడికి దక్షిణ కొరియాలో అవకాశం

కడప అర్బన్ : యోగి వేమన విశ్వ విద్యాలయంలోని భూ విజ్ఞాన శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ జి. శ్రీనివాసులు దక్షిణ కొరియాలో 30 లక్షల రూపాయల వార్షిక వేతనంతో పరిశోధకుడిగా (పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్) ఎంపికయ్యారు. విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య వై పి వెంకటసుబ్బయ్య, డాక్టర్ శ్రీనివాసులను ప్రశంసించారు. విశ్వవిద్యాలయ కీర్తి పెంచేలా దక్షిణ కొరియాలో రూ.30 లక్షల వార్షిక వేతనం అవకాశం పొందడం అభినందనీయమన్నారు. దక్షిణ కొరియా ఇంచియోన్ నగరంలోని ఇన్హా విశ్వవిద్యాలయంలోన సముద్ర శాస్త్ర విభాగంలో పరిశోధకులుగా ఫిబ్రవరి 1న చేరనున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్, పూర్వపు ఉపకళపతి ఆచార్య మునగల సూర్య కళావతి, ప్రధానాచార్యులు ఆచార్య కె. కృష్ణారెడ్డి, అధ్యాపకులు, పరిశోధకులు శ్రీనివాసులును అభినందించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థికి సహకరించాలి

వల్లూరు : రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వల్లూరు టిడిపి మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వల్లూరులో ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయంలో కరపత్రాలు పంచుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు, ఉద్యోగులకు అబద్దపు హామీలతో ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చివరకు వారిని పూర్తిగా విస్మరించారని వాపోయారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రామాంజనేయులు, చెన్నూరు రాంప్రసాద్, మైనార్టీ నాయకులు సర్దం హుస్సేన్, అబ్దుల్ రసూల్, ఐటిడిపి నరసింహ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

విశ్వ హిందీ దివస్ వేడుకలు

కడప అర్బన్ : అలం ఖాన్ పల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశ్వ హిందీ దివస్ వేడు కలు మంగళవారం కెఎస్ఎమ్ హిందీ భవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. హిందీ భాష నేర్చుకోవడం వల్ల కలిగే లాభాలను, భాష విశిష్టతను, ఉద్యోగ అవకాశాలను విద్యార్థులకు హిందీ భవన్ వ్యవస్థాపకులు కేఎస్ ఫర్వతుల్లా వివరించారు. భాష మన సంస్కృతికి పునాది లాంటిదని తెలిపారు. గణిత ఉపాధ్యాయులు చంద్రమోహన్ మాట్లాడుతూ భాష లేకుంటే సంస్కృతి లేదన్నారు. అందరూ భాష నేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల క్రాఫ్ట్ టీచర్ చలపతి, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆలుమ్ని సేవలందాలి

కడప అర్బన్ : విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు ఆలుమ్ని అసోసియేషన్ సేవలు అందాలని విసి ఆచార్య జింక రంగ జనార్ధన్ అన్నారు. నూతన విసిని ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, ఉపాధ్యక్షులు మానస, కార్యదర్శి డాక్టర్ సురేష్, కోశాధికారి శశి కుమార్, సభ్యులు డాక్టర్ శివ శంకర్, సి.వెంకటేష్, ఈరప్ప కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఆలుమ్ని క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాల అడిగి తెలుసుకున్నారు. సమర్థవంతంగా పనిచేయాలని అసోసియేషన్ సభ్యులకు సూచించారు.

కలెక్టర్ తీరు హాస్యాస్పదం

భూ పోరాట సాధన కమిటీ కన్వీనర్ బి.నారాయణ

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న బి.నారాయణ

కలెక్టర్ విజయ్‌రామరాజు తీరు హాస్యాస్పదంగా ఉందని భూపోరాట సాధన కమిటీ కన్వీనర్ బి. నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పాతబ స్టాండలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూములు కాపాడాలని కలెక్టర్‌కు దృష్టికి భూ పోరాట సాధన కమిటీ తీసుకువెళ్తే 'వినతిపత్రం ఇవ్వండి చూస్తాం' అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడాల్సిన బాధ్యత ఆయనకు లేదా అని ప్రశ్నించారు. గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ గ్రామంలో 977/3 సర్వే నంబర్‌లో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని పేర్కొన్నారు. ఈ భూమిని స్వాధీనం చేసుకుని పేద ప్రజల ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని అనేక పర్యాయాలు సిపిఎం, అనుబంధ ప్రజా సంఘాలు, అఖిలపక్షము కలసి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లినా కబ్జాలు ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణదారులు యథేచ్ఛగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి కాపాడడానికి వినతిపత్రం అవసరమా, కలెక్టర్‌కు బాధ్యత లేదని పేర్కొన్నారు. 2021 అక్టోబర్6న కలెక్టర్‌కు ఈ విషయంపై వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. అధికారుల తీరు రాజకీయ నాయకులు దందాలు చేసుకోండి అన్న తీరుగా ఉందని విమర్శించారు. హైకోర్టులో 10 సంవత్సరాలుగా కేసు నడుస్తోందని, ఇప్పటి వరకు తహశీల్దార్, ఆర్‌డిఒ, కలెక్టర్ కౌంటర్ వేయలేదని బాధ్యత రాహిత్యంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టులో ఉన్న కబ్జాదారులు దర్జాగా కబ్జా చేసి ఇల్లు నిర్మించుకుంటూ ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని, ఆయన వినతిపత్రం ఇవ్వమన్నారని, భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోతే పోరాట కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. సికె దిన్నె, ఒంటిమిట్ట, సిద్ధవటం, కడప, బద్వేలులో చెప్పలేనంత కబ్జాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అధికారులు విచారణ చేపట్టి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే గతంలో నిర్వహించిన భూ పోరాటాలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని కలెక్టర్ తెలుసుకోవాలని కోరారు. భూ కబ్జాదాల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని, గోపవరంలో అక్రమ నిర్మాణాలు ఆపాలని, హైకోర్టును గౌరవిస్తూ కౌంటర్ అఫడవిటిని వేయాలని కోరారు. సమావేశంలో బిఎస్‌పి జిల్లా కార్యదర్శి గురప్ప, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు దేవర కృష్ణ, హేతువాద సంఘం జిల్లా కార్యదర్శి సి ఆర్ వి ప్రసాద్ రావు, మధు, అంజి పాల్గొన్నారు.

ఆర్‌డిఒ పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలోనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉక్కు సాధన ఐక్య వేదిక ఆధ్వర్యంలో కడప ఆర్‌డిఒ కార్యాలయ పరిపాలన అధికారి ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుత రాష్ట్ర విభజన సందర్భంగా వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయకుండా మొండి చేయి చూపిస్తుందని అన్నారు. జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలోనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వల్ల నిరుద్యోగ యువతకు ఉపయోగం అన్నారు. ప్రయివేట్ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వల్ల రిజర్వేషన్లు అమలు కావని చెప్పారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సెయిల్ ఆధ్వర్యంలోనే జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుక్కే సురేష్ నాయక్, ఉక్కు సాధన ఐక్య వేదిక, ఎస్.ఎఫ్.ఐ నాయకులు రాహుల్ పాల్గొన్నారు. **పోరుమామిళ్ల:** ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పనులు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన తెలియజేసి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి, నాయకులు శివ, చెన్న క్రిష్ణ, లోకేష్, ప్రసాద్, పీరయ్య, కుమార్, పవన్ పాల్గొన్నారు . **బద్వేలు :** కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలని మంగళవారం ఉక్కు సాధన ఐక్యవేదిక ఆధ్వర్యంలో బద్వేల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏవో సరస్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ 2014లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తర్వాత జిల్లాలో ఉక్కు పరిశ్రమ సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారని, ఇప్పటి వరకు ఎలాంటి పనులు చేపట్టలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని వాపోయారు. ప్రభుత్వ రంగంలో అయితే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్, నాయకులు సాయికుమార్, సుమంత్, రవికుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బంగారు నాగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కడప

కేక్ కట్ చేస్తున్న బంగారు నాగయ్య దంపతులు

48వ డివిజన్ ఇన్‌చార్జి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఎవస్ఆర్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఆయనకు మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఓబుల్ రెడ్డి, సుమన్ ,చిన్న కుమారి, పెద్ద కుమారి, ఐరన్ బాషా, అంజి, కృష్ణ, ఇర్ఫాన్, భవాని పాల్గొన్నారు. **మార్కెట్ యార్డ్ చైర్మెన్‌కు సన్మానం** బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం లో మంగళవారం బంగారు నాగయ్య యాదవ్, సతీమణి మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు గంగాదేవిని తొలి వేముల జయశ్రీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తల లింగమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, ప్రధాన కార్యదర్శి కొప్పుల శివ యాదవ్, జిల్లా యువజన అధ్యక్షులు సిఆర్ఐ సునీల్ జయంత్, 21వ డివిజన్ ఇంచార్జ్ మోతుకూరి సుబ్బరాయుడు, మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ, ఉపాధ్యక్షులు కల్లెసుధాకర్, హస్తంఅంజి, సిందే, రవిచంద్ర,నగర అధ్యక్షులు త్రివిక్రమ్, శ్రీనివాసులు, వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

కడప : కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిరాశ్రయులకు, అనాధలకు విద్యుత్ శాఖ జిల్లా అధికారి ఎస్. మునిశంకరయ్య చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవ సంఘం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. వి. చలపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఫయాజ్ బేగ్, కోశాధికారి రఘు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లక్ష్మీపతి, నాగ మునిస్వామి, షేక్ చాంద్ బాషా, శ్రీకాంత్, శివ భాస్కర్, సామాజిక సేవ సంఘం కార్యవర్గ సభ్యులు కే జయప్ప, నరసింహులు, రవి, పుల్లయ్య, ఎలక్ట్రిసిటీ సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఇ మునిశంకరయ్య

చీకటి జీవోను భేషరతుగా రద్దు చేయాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా తీసుకువచ్చిన జీవో నంబర్ ఒకటిని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి నగర అధ్యక్షులు పి చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనువాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను, ఉద్యోగుల, కార్మికుల, నిరుద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ వాటి గురించి మాట్లాడిన, ర్యాలీలు, సభలు నిర్వహించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం సరికాదని పేర్కొన్నారు. పోలీస్ రాజ్యంగా చేయాలని చూస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ వైఖరి మానుకోవాలని డిమాండ్ చేశారు. బ్రిటీష్ కాలంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వారిపై ఈ జీవోను అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నియంతృత్వ విధానాల ద్వారా ప్రజాస్వామ్య హక్కులను, రాజ్యాంగ హక్కులను పూర్తిగా హరించి వేస్తుందని విమర్శించారు. జాతీయ పోలీస్ కమిషన్ 1861 లో పెట్టిన పోలీస్ చట్టానికి కాలం చెల్లిపోయిందని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, నగర ప్రధాన కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య, సిఐటియు నాయకులు గోపి, కేశవ, ఇమాం, మౌలా, ప్రభాకర్, మాబుతార ,ఆటోరెడ్డి, నాగరాజు, పవన్, మస్తాన్ పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహులు జగన్, చంద్రబాబు

ప్రజాశక్తి - కడప

సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

ప్రస్తుత, మాజీ ముఖ్య మంత్రులు వై. ఎస్. జగన్‌మో హన్‌రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు ఇద్దరూ రాయలసీమ ద్రోహులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి అన్నారు. కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొనబడిన రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ తీసుకురాలేకపోయారన్నారు. విభజన చట్టంలో పేర్కొనబడినట్లుగా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో కడపలో ఉక్కు ఫ్యాక్టరీ గురించి కేంద్రాన్ని నిలదీయలేకపోయారని వాపోయారు. తెలుగు గంగ, గాలేరు-నగిరి, హంద్రీనీవా ఇలాంటి సాగునీటి ప్రాజెక్టులు 80 శాతం కాంగ్రెస్ హయాంలో పూర్తి అయ్యాయని, కానీ వీరిద్దరి పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అన్న చందంగా తయారయింది అన్నారు. రాయల సీమకు అన్యాయం చేస్తూ పోతే రెండు పార్టీలను రాయలసీమ ప్రజలు తరిమి కొడతారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 11న కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కడపకు వస్తున్నారన్నారు. సమావేశంలో నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, గుండ్లకుంట శ్రీరాములు, నజీర్ అహ్మద్, సత్తార్, చార్లెస్, భాస్కర్, నాగరాజు, అలీ ఖాన్ వరిపుల్ల, జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోర్ల శ్రీనివాసులు, శ్యామలాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, బాబు, పొట్టి పట్టి చంద్రశేఖర్ రెడ్డి, ఆనంద్, వేణుగోపాల్, మనోహర్ బాబు, చంద్ర, సాదిక్ అలీ ఖాన్, నజీర్, పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనిఖీ

ఒంటిమిట్ట : సిద్దవటం మేజర్ పంచాయతీలో ఉపాధి పనులను మంగళవారం పీడీ యధుభూషణ్‌రెడ్డి తనిణీ చేశారు. కూలీల మస్టర్లను పరిశీలించారు. కొలతల ప్రకారం పనులుచేస్తున్నారా లేదని అని ఆరా తీశారు. సెరికల్చర్, పండ్లతోటలను సందర్శించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనులను పరిశీలించారు. ఆయన వెంట ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి, అంబర్స్‌మెంట్ సాంబశివారెడ్డి, ఎంపిడిఒ పులిరాం సింగ్, శివశంకర్ రెడ్డి ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు

ఎపిఎస్‌పిడిసిఎల్ జట్టుకు మూడో స్థానం

కడప : కాకినాడలో నిర్వహించినవిద్యుత్ శాఖ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌లో కడప ఏపీఎస్పీడీసీఎల్ ఆపరేషన్ జట్టు మూడవ స్థానంలో నిలిచింది. మంగళవారం నిర్వహించిన మ్యాచ్‌లో కడప ఆపరేషన్, విజయవాడ ఆపరేషన్ సర్కిల్ జట్టుతో తలపడింది. టాస్ గెలిచిన కడప ఏపీఎస్పీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్కు దిగిన విజయవాడ ఆపరేషన్ సర్కిల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 16 ఓవర్లకు 64 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. అనంతరం 65 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కడప ఏపీఎస్పీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ జట్టు 6.5 ఓవర్లలో విజయ లక్ష్యాన్ని ఛేదించింది. టోర్నమెంట్లో మూడవ స్థానంలో నిలిచింది.

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి-కలసపాడు

ఉద్యోగ, ఉపాధ్యాయులు పెండింగ్ డిఎలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీని నిలబెట్టుకోవాలని ఎంఎల్‌సి కత్తినరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షుడు పి. రమణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ వాకా, చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్, కె. ప్రసాద్, రమణారెడ్డి, వెంకట్రామయ్య, మండల ప్రధాన కార్యదర్శి, సి.వెంకట్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, ప్రదీప్, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌సి కత్తినరసింహారెడ్డి

సిబ్బంది కొరతతో ఇబ్బంది

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని భీమగుండం, భూతమాపురం గ్రామాలు కలిసి ఓ పంచాయతీగా ఇరు గ్రామాలకు వైద్య ఆరోగ్య సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయా గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. భీమగుండం గ్రామ వీధుల్లో నిత్యం నీరు పారుతోంది. మురికి ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్య పాలవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐబీవల మండలంలోని పెద్ద పసుపుల గ్రామంలో విష జ్వరాల ప్రబలి ఇద్దరు చిన్నపిల్లలు మరణించారని తెలిపారు. మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగిందని, మంచు కురుస్తోందని.. దీంతో పిల్లలు, వృద్ధులు దగ్గు, పడిశం, జ్వరంతో బాధపడుతున్నారని వాపోతున్నారు. ఈ సమయంలో ఆయా గ్రామాలకు వైద్య ఆరోగ్య సిబ్బందిని పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతపై ప్రత్యేకదృష్టి పెట్టాలని పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఇస్లాంపురంలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. అలాగే అక్కడున్న కాలువ వ్యర్థాలను తీసేయించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ మురళీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కడప నగరంలో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి కార్యక్రమ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాసులురెడ్డి కోరారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, అత్యంత ప్రాధాన్యతగల ఈ సమావేశానికి పులివెందుల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు సమీకరించనున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ, అనుసరించాల్సిన పద్ధతులు వంటి అంశాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎపియుటిఎఫ్ ముందుంటుందని నడింపల్లి మున్సిపల్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు పద్మావతి తెలిపారు. ఎపియుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో ఆ యూనియన్ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపియుటిఎఫ్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి రఫీఉద్దీన్, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆదినారాయణ, మోహన్‌రెడ్డి, కుళ్లాయప్ప, మధుసూదన్‌రెడ్డి, గంగాదేవి, సుజాత పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న విజిలెన్స్ అధికారులు

పేద ప్రజల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు నిలువ ఉంచి బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న నేపథ్యంలో మంగళవారం పట్టణంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు. రూరల్ పరిధిలోని మండి మర్కెంట్ కాంప్లెక్స్ సమీపంలో ఓ గదిలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిలువ ఉంచారు. అలాగే రేషన్ బియ్యాన్ని మిషన్లలో నూకలుగా మార్చి ఆ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఏపి04టిఎక్స్ 2268 నెంబర్ గల లారీలో తరలిస్తుండగా వీటిని గుర్తించి పట్టుకున్నారు. ఇందులో సుమారు 200 బస్తాలకుపైగా రేషన్ బియ్యం, తయారు చేసిన నూకలను స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

భవిత కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విద్యార్థులతో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంఈఓ-1 కార్యాలయ ఆవరణలోని భవిత కేంద్రంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆదరణ సేవా సంస్థ భవిత కేంద్రంలోని చిన్నారులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు ఆట వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ పండుగలలో ప్రత్యేకమైన పండుగ సంక్రాంతి అన్నారు. భవిత కేంద్రం నిర్వాహకులు సంగీత మాట్లాడుతూ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఇలాంటి కార్యక్రమం తమ భవిత కేంద్రంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆ సంస్థ ఉపాధ్యక్షుడు అమరావతి శ్రీనివాసులు, సభ్యులు బండి లక్ష్మీదేవి, శ్రీకాంత్, మాధవ, రాంబాబు, వీరభద్రారెడ్డి పాల్గొన్నారు.

సమాజాన్ని సన్మార్గం వైపు నడిపించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రతి ఒక్కరూ సమాజాన్ని సన్మార్గంవైపు నడిపించాలని ఆధ్యాత్మిక ప్రబోధకులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి సూచించారు. సచ్చిదానందస్వామి ప్రొద్దుటూరుకు వచ్చిన సందర్భంగా మంగళవారం ప్రముఖ చిత్రకారుడు సేవ్ గర్ల్ చైల్డ్ లోగో రూపకర్త రామాంజనేయరెడ్డి (మహేశ్ ఆర్ట్స్) స్వీయ చిత్రపటాన్ని చిత్రీకరించి స్వామికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ్‌గర్ల్ చైల్డ్ ప్రాజెక్ట్ పలువురికి తెలిసేలా సమాజంలో మార్పునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వరుణ్‌కుమార్‌రెడ్డి, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, సాయి పద్మభూషణ్, నారాయణ, ఆర్వీట్ కుమారి ప్రసన్న పాల్గొన్నారు.

16న పార్వేట కార్యక్రమం

- శ్రీలక్ష్మీమాధవరాయస్వామి ఆలయ చైర్మన్ బి.సుబ్బరాయుడు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు శ్రీ లక్ష్మీమాధవరాయ స్వామి ఆలయంలో సంక్రాంతి పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు తెలిపారు. శనివారం భోగి, ఆదివారం మకర సంక్రాంతి, సోమవారం కనుమ పండుగ నిర్వహిస్తున్నటు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం పార్వేట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కేరళ వాయిద్యాలు, చెక్కభజన, కోలాటం వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - చాపాడు

వరి ధాన్యం

తాము పండించిన వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని మండలంలోని శ్రీరాములుపేట, పెద్ద గురువలూరు గ్రామాల రైతులు అధికారులను కోరుతున్నారు. ఈ ఏడాది వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరతో సివిల్ సప్లయ్ అధికారుల ఆధ్వర్యంలో ఆర్‌బికెలలో కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. అయితే ఆ ఆదేశాలు ప్రకటనలకే పరిమితమైంది. క్షేత్రస్థాయిలో ఒక బస్తా కూడా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. తమకు ఎలాంటి ఆదేశాలు అందలేదని అధికారులు పేర్కొంటున్నారు. గతేడాది కొనుగోలు కేంద్రాల్లో 8 బస్తాలు రూ.12 వేలకు వరి ధాన్యం తీసుకున్నారు. మార్కెట్‌లో కేవలం రూ.9 వేలకు మాత్రమే ధర ఉండేది. ఈ పరిస్థితుల్లో రైతులు అధికంగా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తెచ్చి అమ్మారు. ఈ ఏడాది ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనప్పటికీ చాలామంది రైతులు తాము పండించిన వరి ధాన్యం మార్కెట్‌లో కంటే ఎక్కువ ధరలకు ఎలాంటి నిబంధనలు లేకుండానే అమ్మారు. అయితే శ్రీరాములపేట, పెద్ద గురువలూరు గ్రామాల వద్ద ఎంటియు అనుమతి ఉన్న రకాన్ని రైతులు సాగు చేశారు. ఈ వరి ధాన్యానికి మార్కెట్‌లో డిమాండ్ లేదు. 8 బస్తాల ధర కేవలం రూ.9వేలు మాత్రమే ఉంది. ఈ ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

20 ఎకరాల్లో ఎంటియు రకం వరి సాగు చేపట్టాను. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మేందుకు అధికారులను సంప్రదిస్తే, వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వరి ధాన్యాన్ని ప్రభుత్వ గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరిస్తున్నామని అధికారులు ప్రకటనలకే పరిమితం అవుతున్నారు. ఇప్పటికైనా ఆచరణలో పెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

- వీరారెడ్డి, రైతు, పెద్దగురువలూరు

గుట్టల్లో ఆక్రమణలు - పట్టని అధికారులు

ప్రజాశక్తి - వేంపల్లె

కబ్జా స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి

స్థానిక గండి రోడ్డులో ఉన్న పిల్ల స్వామి గుట్ట వద్ద కొందరు భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. వేంపల్లె గ్రామంలోని చుట్టుపక్కల ఉన్న స్థలాలకు, భూములకు ధరలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో పలువురు అక్రమంగా డబ్బును సంపాదించేందుకు కొండలో ఉన్న స్థలాలను ఆక్రమించి, హద్దులు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇవన్నీ తెలిసి కొందరు అధికారులు నిస్సహాయస్థితిలో ఉంటే, మరికొందరు కబ్జాదారులతో కుమ్మక్కై వాటిని సద్వినియోగం చేసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. గండి రోడ్డులోని పిల్ల స్వామి గుట్ట సమీపంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతం కూడా కొద్దిగా ఖరీదుగా మారింది. ఈ పరిస్థితుల్లో ఖాళీగా ఉన్న స్థలంపై అధికార పార్టీ నాయకులకు కన్ను పడింది. విలువైన స్థలం కావడంతో కొందరు వైసిపి నాయకులు జెసిబి సాయంతో గుట్ట ప్రాంతంలో ఉన్న ఖాళీ స్థలాన్ని చదును చేసి చుట్టూ రాళ్లతో హద్దు ఏర్పాటు చేసి స్థలాన్ని సొంతం చేసుకున్నట్లు తెలిసింది. అధికార పార్టీ నాయకులు స్థలాన్ని కబ్జా చేస్తుండడంతో అధికారులు మౌనం వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పులివెందుల నియోజకవర్గంలో స్థలాలను కబ్జా చేస్తే సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి చెడ్డ పేరు వస్తుందని తెలిసిన అధికారులు, ముఖ్య నాయకులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బలంగా వస్తున్నాయి. గండి రోడ్డులోని రాజారెడ్డి నగర్ సమీపంలోని గుట్టలో కొన్ని నెలల క్రితం శవాన్ని పూడ్చకుండా అడ్డుకున్న రెవెన్యూ అధికారులు.. గుట్టలు కబ్జా చేస్తుంటే కనిపించడం లేదా అనే విమర్శలున్నాయి. గండి రోడ్డులో అధికారులు ఇది ప్రభుత్వం భూమి అని గతంలో బోర్డు వేశారు. ఇప్పుడు ఆ స్థలంలో అధికారులు వేసిన బోర్డు కనపడకపోవడంతో అధికారులపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా కబ్జా అయిన విలువైన స్థలాలను కాపాడే బాధ్యత అధికారులు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. స్థలాల ఆక్రమణ విషయం తహశీల్దార్ దృష్టికి వెళ్లగా ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో బోర్డు పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.

వెలగని విద్యుత్ దీపాలతో భయాందోళనలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

వెలగని వీధి దీపం

మండల పరిధిలోని చిన్నదండ్లూరు పంచాయతీలోని పి.గోపాలపురం (కొత్త) గ్రామంలో రోడ్లపై విద్యుత్ దీపాలు వెలడగంలేదు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. వీధి దీపాలు కేవలం అలంకారప్రాయంగా ఉన్నాయనే విమర్శలున్నాయి. గ్రామ సమీపాన కొండ ఉండడంతో అక్కడ సంచరించే విష ప్రాణులు గ్రామంలోకి వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీకటిలో విష ప్రాణులు కనిపించడంలేదని స్థానికులు హడలిపోతున్నారు. వీధి దీపాలు వెలగడం లేదని, వాటిని మార్చాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో ఆరుబయట కూర్చోవాలంటే కటిక చీకటిలో భయంగా ఉందని పేర్కొంటున్నారు. ఏ వైపు నుంచి ఏమి వస్తుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో చిన్న పిల్లలను బయటకు పంపాలంటే భయంగా ఉందని వాపోతున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో కొందరు గ్రామస్తులు వారి ఇళ్లలోని విద్యుత్తుతో దీపాలు వెలిగించి వీధుల గుండా పోవు వారికి దారి చూపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'ఉక్కు'పై బిజెపి మొండి వైఖరి

మైదుకూరులో వినతి పత్రం అందిస్తున్న ఉక్కు ఐక్య వేదిక నాయకులు

ప్రజాశక్తి - మైదుకూరు

కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలోనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉక్కు సాధన ఐక్య వేదిక కోరింది. ఆ మేరకు ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్‌కుమార్, ఉక్కు సాధన ఐక్యవేదిక కన్వీనర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధికి జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం విస్మరించిందన్నారు. ప్రైవేట్ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వల్ల రిజర్వేషన్ అమలు కాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎద్దు రాహుల్, సిఐటియు నాయకులు మగ్దుం, శంకర్ పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో బిజెపి మొండి వైఖరి విడనాడి, ఉక్కు పరిశ్రమను త్వరగా ఏర్పాటు చేసి నిరుద్యోగులు ఉద్యోగాలివ్వాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్‌రాజ్, ఎస్‌ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేష్ కోరారు. ఆ మేరకు వారు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఉక్కు సాధన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇన్‌చార్జి తహశీల్దార్ జెఎస్ సుబానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను విభ జిం చిన తర్వాత కడపకు స్టీల్ ప్లాంట్ ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఉక్కు పరిశ్రమపై ఎలాంటి ప్రగతి సాధిం చ లేదన్నారు. వెంటనే కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాల న్నారు. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభు త్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాక పోతే కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పెద్ద ఎత్తున పోరాడు తామన్నారు. మోహన్, కష్ణ, రాజు, రాజేష్, రవి పాల్గొన్నారు. **ఖాజీపేట :** కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలోనే ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ ఉక్కు సాధన ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి స్థానిక తహశీల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు పులురు నారాయణ, రాష్ట్ర మాల మహానాడు రాయల సీమ ఉపాధ్యక్షుడు గున్నంపాటి వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటరమణ, రైతు సంఘం జిల్లా నాయకులు బచ్చల వెంకట సుబ్బయ్య, ఉక్కు సాధన ఐక్య వేదిక, ఎస్‌ఎఫ్ఐ నాయకులు మురళి, రాష్ట్ర మలమానాడు మైదుకూరు నియోజకవర్గ అధ్యక్షులు రామలక్ష్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజా, చికామని, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పల్లె గంగాధర్ పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** కేంద్ర ప్రభుత్వం విభజన హామీలలో భాగంగా కడప ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగంలో నిర్మించాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రభుత్వ రంగంలోనే కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని మంగళవారం ఉక్కు సాధన ఐక్య వేదిక అధ్వర్యంలో ఆర్‌డిఒ శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల శివనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, సిఐటియు నాయకులు మన్సూర్, ఆవాజ్ బాషా, ఎస్‌ఎఫ్ఐ నాయకులు ఇమామ్, డివైఎఫ్ఐ నాయకులు సాయి, సిపిఎం కృష్ణ, బాషా పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** సెయిల్ ఆధ్వర్యంలోనే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉక్కు సాధన ఐక్య వేదిక ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో మంగళ వారం ఆర్ఐకి ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎద్దు రాహుల్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కలివేల రాజ శేఖర్, ఎర్రపల్లి అజయ్ వినతిపత్రం సమర్పించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వాలీబాల్ క్రీడను ప్రారంభిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని వైసిపి పార్లమెంటరీ సెక్రటరీ సారెడి చంద్రశేఖర్‌రెడ్డి, పులివెందుల డిఎస్‌పి శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చి ఆవరణలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్రం, ఎస్‌సిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ యజమాని సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్తంగా నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు, ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాసులు, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ పోటీలో 13 జట్లు తలపడ్డాయి. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మొమ్మెల రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దముడియం

విద్యార్థుల దంతాలను పరిశీలిస్తున్న డాక్టర్ సబిత

మేడిదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నెమళ్లదిన్నె మండల పరిషత్ స్కూల్ విద్యార్థులకు మంగళవారం దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సబిత విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ప్రతినెల విద్యార్థులకు దంత పరీక్షలు చేయుటకు పిహెచ్‌సి పరిధిలోని అన్ని స్కూళ్లకు నేరుగా వెళ్లి దంత పరీక్షలు నిర్వహిస్తారని మేడిదిన్నె వైద్యాధికారి మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. దంత పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన చికిత్సలు అందజేశారు. మండల పరిషత్ స్కూల్లో, అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవీంద్రనాథ్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్త వసంత, ఆశా కార్యకర్త, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

చర్చి స్థలాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి - చాపాడు

సమస్యను విన్నవిస్తున్న ఎస్‌సి కాలనీవాసులు

మండలంలోని పెద్ద గురువలూరు ఎస్‌సి కాలనీలో సర్వేనెంబర్ 158లో 0.05 సెంట్ల చర్చి స్థలం ఆక్రమణకు గురవుతోందని, దీన్ని రెవెన్యూ అధికారులు పరిరక్షించాలని గ్రామ కాలనీవాసులు కోరారు. ఆ మేరకు మంగళవారం తహశీల్దార్ సుభానికి వినతి పత్రం అందజేశారు. నాగయ్య, ఓబులేసు మరికొందరు మాట్లాడుతూ 2006లో చర్చికి స్థలాన్ని కేటాయిస్తే గ్రామానికి చెందిన వీరయ్య స్థలాన్ని ఆక్రమించి ఇంటిని నిర్మించుకునే ప్రయత్నం చేస్తున్నాడని తహశీల్దార్‌కు వివరించారు. గతంలో కూడా స్థలాన్ని పరిరక్షించాలని అధికారులను కోరామన్నారు. అయినా ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఇప్పటికైనా స్థలాన్ని పరిరక్షించి చర్చి స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడాలని వారు కోరారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

వేంపల్లె : రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు స్థానిక ఆర్‌పిఎస్‌ఆర్ క్రికెట్ అకాడమీ విద్యార్థులు ఎంపికైనట్లు అకాడమీ కోచ్ షరీఫ్ పఠాన్ తెలిపారు. పుల్లంపేట ఎస్‌జిఎఫ్ఐ అండర్-19 క్రికెట్ ఎంపికలో ప్రతిభ చూపడంతో 5గురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 11 నుండి 13వ తేదీ వరకు మచిలీపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో వీరు పాల్గొం టారని తెలిపారు. అండర్-19లో కాత్యాయని, బాలాజీ, కృష్ణ, అహమ్మద్, మన్సూరీ విద్యార్థులు ప్రతిభ చూపగా, అండర్-14 వేంపల్లె విభాగంలో అక్షితరెడ్డి ప్రతిభ చూపినట్లు చెప్పారు. విద్యార్థులు ప్రతిభ పట్ల క్రికెట్ అకాడమీ చైర్మన్ రామిరెడ్డి విశ్వనా థరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

రెడ్యం పరామర్శ

ఖాజీపేట : పత్తూరుకు చెందిన టిడిపి జిల్లా మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి నిగినేని పుల్లయ్య నాయుడును, అదే గ్రామానికి చెందిన నల్లగండ బాల య్య నాయుడును మంగళ వారం ఎపిఎస్ ఆర్‌టిసి మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి పరామర్శించారు. తవ్వా సుబ్బారెడ్డి, రెడ్యం ధీరజ్‌రెడ్డి పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 335/2019

వెన్నపూస రవిచంద్ర, S/o చెన్నకేశవరెడ్డి, హిందూ, 46 సం॥లు, డోర్‌నెం.21/358, రాజాజి రోడ్డు, ప్రొద్దుటూరు.
...వాది

Vs

సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, S/o సయ్యద్ మహబూబ్‌బాష, ముస్లిం, 50సం॥లు, అసిస్టెంట్ ఇంజనీర్, సెకండ్ ఫ్లోర్, సిపిడి డిపార్ట్‌మెంట్, చింతకొమ్మదిన్నె, కడప.
...ప్రతివాది

సమను

పై నెంబరు దావాను వాది దావా మొత్తం వగైరాలు రాకోరి ప్రతివాది అయిన నీ పైన దాఖలు చేసివున్నాడు. అట్టి దావా యందు నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 18/1/2023వ తేదీన ఉ॥ 10.30ని॥లకు స్వయంగా కానీ, లాయరు గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 18/1/2023

//By Order Of the Court//

ఎమ్.ప్రకాశ్, వి.సునీల్‌కుమార్‌రెడ్డి, ఎస్.రహమతుల్లా

అడ్వకేట్స్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 257/2019

జి.సంజీవరాయుడు, S/o సుబ్బరాయుడు, హిందూ, 45 సం॥లు, టంగుటూరు గ్రా॥, రాజుపాళెం మం॥, కడప జిల్లా.
...వాది

Vs

బి.ప్రభాకర్, S/o లేటు ఏసన్న, క్రిష్టియన్, 44 సం॥లు, డోర్‌నెం.26/1/17700, రామక్రిష్ణా కాలనీ, కన్నెలూరు గ్రా॥, జమ్మలమడుగు మం॥, కడప జిల్లా.
...4వ ప్రతివాది

దావా సమను మరియు నోటీసు

పై నెంబరు దావాను బి.మార్తమ్మ(పోతి) గారు రాయించిన విక్రయ ఖరారు పత్రం మరియు ప్రామిసరి నోట్లు వసూలు కోరి వారసులు అయిన మీ పైన దాఖలు చేసి వుంటున్నారు. అట్టి దావాలో మరియు ఆస్తిని జప్తి కోరి I.A.No.699/2019 నెంబరు అటాచ్‌మెంట్ పిటిషన్‌లో మీకుమ ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టులో ఖుద్దున గానీ, వకీలు ద్వారా కానీ 24/1/2023వ తేదీన ఉదయం 10.30ని॥కు పై కోర్టులో తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీ తీర్మానించబడును.

వాయిదా తేది : 24/1/2023

G.SRINIVASULU
G.PARAMESWARA KUMAR
Advocates, PRODDATURU.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL - COM-II ADDITIONAL DISTRICT JUDGE, KADAPA AT PRODDATUR.

M.V.OP. No. 32/2022

Mohit Jugal Malakar, M/o Anima Jugal Malakar, aged about 7 years, Hindu, minor, represented by his mother as natural guardian, Anima Jugal Malakar, w/o Himanshu Malakar @ M.Jugal, aged about 31 years, Hindu, cloth business, previously resident of Sasara, Bhandara Sasra, Maharashtra State, Pin Code:441802, now residing at Mulpost Halsi TU, Tq, Nilanga, Halsi Tugaon, Lator, Nilanga, Maharashtra. Mohit Jugal Malakar Aadhaar No. 3169 3973 1439, AnimaJugal Malakar Aadhaar No.5723 5122 7368.
...Claimant

Vs

1. Chowduru Mahaboob Hussain, S/o C. Khaja Hussain, aged about 29 years,Muslim, Driver of the 1" respondent's Maruthi Swift Dzire Car bearingNo.AP-26-AH-9888, resident of D.No.3/161, Upstairs, Sai Kuteer road,Y.M.R Colony, Proddatur town and Mandal, YSR Kadapa District. ...Respondent No.3

The claimant filed the petition in the above matter against you, if you have got any objection you may appear before this Hon'ble Tribunal at 10.30 A.M, on or before18-01-2023, either in person or through an Advocate and file your objection, if you failed to do so, the matter Will be decided exparte.

E.V. SUDHAKAR REDDY
S. NOORULLAH
P. ANIL KUMAR
Advocates, PRODDATUR.

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA

I.P. No. 63/2022

Machupalli Venkata Nagendra Babu Rao. S/o Machupalli Subbanna, Door No.100/39, Viswanathapuram, Kadapa. ...Petitioner

Vs

1. Dasari Gangaraju, S/o Dasari Ganganna,
2. Dasari Vishalakshi W/o Dasari Gangaraju.
R1& R2 are residing at Nandimanadalam Village, Pendlimarry Mandal, Kadapa District.
3. Netapali Parvathi, W/o N.Srinivasul Reddy Nandimanadalam Village, Pendlimarry Mandal, Kadapa District.
4. Kandila Subba ReddyResiding at Diguvakothapalli,Vallur Mandal, Kadapa Distirct.
5. V. Chikkanna,Maruthi Nagar, Kadapa.
6. Ammigari Gangi Reddy, Residing at Pagadalapalli Village, Pendlimarri Mandal, Kadapa District.
7. P. Madhusudhan Reddy, Residing at Krishnadevaraya Colony, Kadapa.Cell No.8179594815.
8. Gopparaju Narayana Swamy, S/o Veerappa, Sastri Nagar, Akkayapalli, Kadapa.
9. P. Ramanjaneyulu, S/o P. Ganganna,Residing at Tharmal Kendram, RTPP, Kalamala, Yerraguntla Mandal, Kadapa District.
10. V. Nagireddy, S/o Pullareddy,Residing at Vivekanandanagar, Kadapa.

...Respondents

NOTICE TO THE RESPONDENTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the respondents to appear on 20-01-2023 at 10:30 A.M. in the above Court either personally or through Advocate failing which the matter will be decided exparte.

//By order of the Hon'ble Court//

Y. SRINIVASULU
Advocate for plaintiff,
KADAPA.

రాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి : సిద్ధవటం

E.P.No. 8/2019
O.S.No. 25/2012

ఆదాల వెంగల్‌రెడ్డి ...D.Hr/ వాది

Vs

1.శ్రీమతి భవనాశి యల్లమ్మ & 21 ఇతరులు
...J.Dr/ ప్రతివాదులు

పై E.P.లో13వ J.Dr.కు పత్రికా ముఖముగా U/021 R35 CPC నోటీసు

To,
J.Dr.No.13: శ్రీమతి భవనాశి చంద్రమ్మ, W/o వెంకటరమణ, ఎస్. రాజంపేట గ్రామం, సిద్ధవటం మం॥, వైఎస్ఆర్ కడప జిల్లా.

అను మీరు జడ్జిమెంట్ డెటార్‌గా మరియు శ్రీమతి భవనాశి యల్లమ్మ & ఇతరుల మీద పై E.P. D.Hr.ని సలుపగా, సదరు E.P. మీ యొక్క హాజరుకు మరియు అభ్యంతరాలు తెలుపుటకు గాను వాయిదా 24.01.2023వ తేదీకి వాయిదా వున్నది. కావున సదరు 24.01.2023వ తేదీ ఉ॥10.30 ని॥లకు మీరు ఖుద్దునగానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్న యెడల కోర్టు వారికి తెలుపుకోనంతట పై E.P.ని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

ది: 11/01/2023

//రాజశ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

M.సుధాకర్‌బాబ్జీ
వకీలు, కడప.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

4/624, విజయ ఐ హాస్పిటల్, గాంధీరోడ్, ప్రొద్దుటూరు, వైఎస్ఆర్ కడప 516360,ఎపి
టెలిఫోన్: 08564-251031. ఇ-మెయిల్: cb0051@unionbankofindia.bank

రూల్ 8(1) ప్రకారం స్థిరాస్థి కొరకు స్వాధీనతా నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2022 సెక్షన్ 13(2) తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాల మేరకు దిగువ సంతకందారైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రొద్దుటూరు-3 బ్రాంచ్ అధీకృత అధికారి బ్యాంకు నుండి రుణసౌకర్యం పొందిన రుణగ్రహీతలు 1. మెస్సర్స్ లక్ష్మీ నరసింహ మెడికల్ ఎంటర్‌ప్రైజెస్, తరపున ప్రొ.డి చంద్రమౌళి, నివాసం డోర్ నెం. 10-699, ఇస్లామ్‌పురం వీధి, ప్రొద్దుటూరు 516360, 2. శ్రీమతి అల్లి తులసమ్మ (హామీదారు), భర్త ఎ.ఈశ్వరయ్య, నివాసం 5-802, దేవాంగపేట, ప్రొద్దుటూరు 516360 లకు నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం రు.5,95,233.54/- (ఐదు లక్షల తొంభై ఐదు వేల రెండు వందల ముప్ఫయ్‌మూడు రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రము)ను నోటీసు అందిన 60 రోజుల్లోగా వడ్డీతో సహా చెల్లించాల్సిందిగా కోరుతూ ది.24-1-2022న డిమాండ్ నోటీసు జారీ చేశారు.

అయితే రుణగ్రహీతలు నిర్దేశిత గడువులోగా బకాయి మొత్తమును చెల్లించటంలో విఫలం కావటంతో దిగువ సంతకందారైన బ్యాంకు అధీకృత అధికారి రుణసౌకర్యం కోసం బ్యాంకుకు తనఖా పెట్టిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులను పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారాల మేరకు ది.6-1-2023వ తేదీన భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకానికి, రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది.

పైన పేర్కొన్న బకాయి మొత్తమునకు దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులు బ్యాంకు, ప్రొద్దుటూరు-3 బ్రాంచ్‌కు హామీగా వున్నందున వీటిపై ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియచేయటమైనది. పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం ఈ నోటీసు ద్వారా లభించిన గడువులోగా తనఖాలో వున్న స్థిరాస్తులను విడిపించుకునేందుకు దృష్టి సారించాలని ఈ నోటీసు ద్వారా సూచించటమైనది.

స్థిరాస్థి వివరాలు

వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు శ్రీరామ్‌నగర్, దేవాంగపేట, డి.నెం. 5-802లో శ్రీమతి అల్లి తులసమ్మ పేరిట వున్న 59.10 చ.గజాల స్థలం, అందులో వున్న ఇల్లు మొత్తం. హద్దులు: తూర్పు. కె జంగమయ్యకు చెందిన ఇల్లు, పశ్చిమం. చిన్న రోడ్డు, ఉత్తరం. పి సుబ్బారాయుడు, రెడ్డివెంకటప్పకు చెందిన ఇల్లు, దక్షిణం. ఎస్.ఓబులరెడ్డికి చెందిన స్థలం.

తేదీ: 06-01-2023.
స్థలం: కడప.

సం. ఎం.పి.రంజిత్‌కుమార్
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున